# Uniforms Distributed for Transport staff at Dravidian University

తేది:23.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు తన ఛాంబర్‌లో వర్శిటీ డ్రైవర్లు, క్లీనర్‌ల సిబ్బందికి యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. సోమవారం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వర్శిటీ డ్రైవర్లు, క్లీనర్లుగా పనిచేస్తున్న 13 మంది సిబ్బందికి యూనిఫామ్ దుస్తులు, బెల్టులు, షూష్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... వర్శిటీ వాహనాలను నడిపేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. అదేవిధంగా వాహనాలను అతివేగంతో నడపరాదని సూచలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, వర్శిటీ ఇంజనీర్ భాస్కర్, అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







